

అమ్మవారి ఆలయాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఐదోరోజు కొనసాగుతున్నాయి. గురువారం సంజయ్‌నగర్ శ్రీ నల్లపోచమ్మ – తుల్జాభవాని ఆలయాల్లో అమ్మవారిని శ్రీ ధనలక్ష్మీ దేవిగా అలంకరించారు. శ్రీ ఇందిరానగర్ శ్రీనల్లపోచమ్మ – ముత్యాలమ్మ ఆలయం, న్యూగంగానగర్ శ్రీకనకదుర్గా ఆలయం, మహంకాళీ స్ట్రీట్ శ్రీమహంకాళీ ఆలయాల్లో అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయాల నిర్వాహకులు భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

**- జియాగూడ, అక్టోబర్ 19**





నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్ సీతారాంబాగ్‌లో పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ఎంఎస్.ప్రభాకర్ రావు, నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్

# ప్రత్యేక అలంకరణలో అమ్మవార్లు



గుడిమాల్కాపూర్‌లోని యాదవ్ నగర్‌లో మాతా విశాల్ జాగరణ్ కార్యక్రమంలో పాల్గొన్న కార్వాన్ బీఆర్ఎస్ అభ్యర్థి మిత్రకృష్ణ, బీఆర్ఎస్ నాయకుడు తూంకుంట అరుణ్‌కుమార్ – కార్వాన్, అక్టోబర్ 19

## సామాన్యుల కోసం పనిచేయడం అభినందనీయం



బీఆర్ఎస్ ప్రభుత్వం సామాన్య ప్రజల కోసం పనిచేయడం అభినందనీయం. వచ్చే ఎన్నికల్లో గెలిస్తే రేషన్‌కార్డుపై సన్నబియ్యం ఇస్తామని చెప్పడం ధైర్యంతో కూడిన నిర్ణయం. సామాన్య, మధ్య తరగతి ప్రజలకు సన్న బియ్యం దొరికితే ప్రతి రోజు పండగలాగే ఉంటుంది. ఇలాంటి నిర్ణయం తీసుకోవడం మాకందరికీ లాభదాయకం. **- మౌనిక, కార్వాన్**

## ప్రజలకు అందుబాటులో ఉంటూ..



ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలను కొనసాగించడానికి కృషి చేస్తామని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. గురువారం నియోజకవర్గానికి చెందిన షేక్ హమీద్ ఎమ్మెల్యేను సన్మానించారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల అభివృద్ధికి కౌసర్ మొహినుద్దీన్ కృషి చేశారని ఆయన అన్నారు.

**- మెహిదీపట్నం, అక్టోబర్ 19**

## 21న మాతారాణి కా విశాల్ జాగరణ



విశాల్ జాగరణ పోస్టర్‌ను ఆవిష్కరించిన ధూల్‌పేట నవరాత్రి ఉత్సవ సమితి హైదరాబాద్ ప్రతినిధులు

అబిడ్స్, అక్టోబర్ 19 : ఈ నెల 21న ధూల్‌పేట నవరాత్రి ఉత్సవ సమితి హైదరాబాద్ ఆధ్వర్యంలో రహీంపురాలోని డాక్టర్ అంబేద్కర్ భవన్ (ప్లేగ్రౌండ్)లో మాతారాణి కా విశాల్ జాగరణ నిర్వహిస్తున్నట్లు సమితి చైర్మన్ ఎం. శ్రీధర్‌బాబు, అధ్యక్షుడు టి. జితేందర్‌సింగ్, ప్రధాన కార్యదర్శి పి. కృష్ణ, కోశాధికారి నిర్మేషసింగ్, సలహాదారులు ఎం.మహేశ్, పి.రవీందర్ సింగ్, విఫిన్ రాజ్ సింగ్, వైస్ చైర్మన్ కె.సత్యనారాయణ తెలిపారు. గురువారం జాగరణ బ్రోచర్‌ను విడుదల చేశారు. గాయకులు ఠాకూర్ రవిసింగ్, కోమల్ తివారి (కాన్‌పూర్), ఎస్. రాజన్‌కుమార్, మేంటి నటరాజన్ బృందం (ఢిల్లీ) వారితో దేవతా మూర్తుల వేషధారణతో నృత్యాలుంటాన్నారు. కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు ఎం. సదానందం గుప్తా, టి. సచిన్ రాజసింగ్ పాల్గొన్నారు.



లంగర్‌హౌస్‌లో పూజల్లో పాల్గొన్న కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్



లంగర్‌హౌస్ మాతా మండపంలో అన్నదానం చేస్తున్న సంగం మఠాధిపతి రాహుల్‌దాస్ బాబా



గుడిమల్కాపూర్‌లో పూజల్లో పాల్గొన్న నాయకులు మురళి , శ్రీకాంత్, టింకు

# ఘనంగా బతుకమ్మ వేడుకలు



కోఠిలోని సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖాన ఆవరణలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ఆడుతున్న దవాఖాన సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి

మెహిదీపట్నం, అక్టోబర్ 19 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను నాంపల్లి, కార్వాన్ నియోజకవర్గాల్లో ప్రజలు భక్తి, శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. కార్వాన్ నియోజకవర్గం లంగర్ హౌస్ డివిజన్‌లో జరిగిన పూజల్లో సంగం మఠాధిపతి రాహుల్‌దాస్ బాబా, బీఆర్ఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్, నాంపల్లి నియోజకవర్గంలో జరిగిన పూజలలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ఎంఎస్.ప్రభాకర్ రావు , బీఆర్ఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ పాల్గొని పూజలు చేశారు.

సుల్తాన్‌బజార్, అక్టోబర్ 19 : దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా కోఠిలోని సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖానలోని అమ్మవారి ఆలయంలో ఆయుధ పూజలు చేశారు. గురువారం దవాఖాన ఆవరణలోని అమ్మవారి ఆలయంలో సూపరింటెండెంట్ డాక్టర్ కె రాజ్యలక్ష్మి, సిబ్బందితో కలిసి బోనాలు సమర్పించారు. దసరా నేపథ్యంలో వైద్యులు, సిబ్బందికి అన్న ప్రసాద వితరణ చేశారు. శుక్రవారం దుర్గాష్టమి సందర్భంగా వార్డులు, ఆపరేషన్ థియేటర్లలో ఆయుధ పూజ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ సీహెచ్ ప్రభాకర్,ఉద్యోగులు లక్ష్మణ్, వేణు,సూర్య ప్రకాశ్, రేడియాలజిస్ట్ శ్రీనివాస్ రెడ్డి, టెక్నికల్ స్టాఫ్ శివరాజ్, వైద్యులు, స్టాఫ్ నర్సులు, వైద్య సిబ్బంది బాలరాజు, విజయ్, రాజశేఖర్, బాబు, వినోద పాల్గొన్నారు.



కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్‌లో బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. గురువారం జరిగిన వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు చంద్రకాంత్, వసంత్ రెడ్డి, కోయల్‌కార్ గోవింద్‌రాజ్, ఆరెళ్ల జగదీశ్ యాదవ్, కృష్ణాదాస్ పాల్గొన్నారు.**- మెహిదీపట్నం, అక్టోబర్ 19**



కోఠిలోని సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖానలోని అమ్మవారి ఆలయంలో దుర్గాష్టమి సందర్భం గా బోనాలు, తొట్టెలను సమర్పిస్తున్న దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ కె.రాజ్యలక్ష్మి, ఆర్ఎంవో ప్రభాకర్